# 1.సంకీర్ణ సంఖ్యలు

**IPE : 2VSAQ & 1 SAQ = 2 + 2 + 4= 8 Marks**

## ముఖ్యమైన సూత్రాలు, నిర్వచనాలు

**1)** సంకీర్ణ సంఖ్యల సాధారణ రూపము z=a+ib (లేదా) z= (a, b) ఇక్కడ $a, b \in R$, $i=\sqrt{-1}$

ఇందులో a ను z యొక్క వాస్తవ భాగము మరియు b ను కల్పిత భాగము అంటారు.

**2)** ఒక సంకీర్ణ సంఖ్య (i) శుద్ధ వాస్తవ సంఖ్య అయిన దాని కల్పిత భాగము శూన్యం అగును.

(ii) శుద్ధ కల్పిత సంఖ్య అయిన దాని వాస్తవ భాగము శూన్యం అగును.

**3) సంకీర్ణ సంఖ్యల సమానత్వం:** $a+ib=c+id \Leftrightarrow a = c$ and $b = d$

**4)** $z_1=a+ib$, $z_2 = c+id$ అయిన (i) $z_1+z_2 = (a+c) + i(b+d)$

(ii) $z_1.z_2 = (a+ib)(c+id) = (ac-bd) + i(bc+ad)$; $(a+ib)(c-id)=(ac+bd)+i(bc-ad)$

(iii) $\frac{z_1}{z_2} = \frac{a+ib}{c+id} = \frac{(a+ib)(c-id)}{(c+id)(c-id)} = \left(\frac{ac+bd}{c^2+d^2}\right) + i\left(\frac{bc-ad}{c^2+d^2}\right)$

**Hints:** (i) $\sqrt{-a} = i\sqrt{a}, a \in R^+$ (ii) $(a+ib)^2 = (a^2-b^2)+i2ab$

(iii) $(a+ib)(a-ib) = a^2+b^2$ (iv) $\frac{1+i}{1-i} = i$ (v) $\frac{1-i}{1+i} = \frac{1}{i} = -i$

**5)** z=a+ib అయిన దాని (i) సంయుగ్మం $\bar{z}=a-ib$ (ii) సంకలన విలోమం $-z = -a-ib$

(iii) గుణకార విలోమం $z^{-1} = \frac{1}{a+ib} = \frac{a-ib}{a^2+b^2}$

(iv) మాపము $|z| = \sqrt{a^2+b^2}$ (v) $\text{Arg } z = \text{Tan}^{-1}\left(\frac{b}{a}\right)$

**6.1)** b>0 అయినప్పుడు a + ib యొక్క వర్గమూలం $\sqrt{a+ib} = \pm\left(\sqrt{\frac{r+a}{2}} + i\sqrt{\frac{r-a}{2}}\right)$, $r = \sqrt{a^2+b^2}$

**6.2)** b>0 అయినప్పుడు a−ib యొక్క వర్గమూలం $\sqrt{a-ib} = \pm\left(\sqrt{\frac{r+a}{2}} - i\sqrt{\frac{r-a}{2}}\right)$, $r = \sqrt{a^2+b^2}$

**7) మాప అయామ రూపం లేదా ధృవ రూపం:**

z = x+iy అయిన z=r (cosθ+isinθ)ను మాప అయామ రూపం అందురు.

(i) మాపం=$|z| = r = \sqrt{x^2+y^2}$

(ii) అయామం= $\theta = \text{Tan}^{-1}\left(\frac{y}{x}\right) \in (-\pi, \pi]$

Arg (1) = 0;
Arg (i)=π/2;
Arg (−1) = π;
Arg (−i) = −π/2




**8.1)** Arg z=θ అయిన Arg $\bar{z} = -\theta$

**8.2)** Arg $z_1=\theta_1$ మరియు Arg $z_2=\theta_2$ అయిన (i) Arg $(z_1.z_2)=\theta_1+\theta_2$ (ii) Arg$(z_1/z_2)=\theta_1-\theta_2$

**9)** cosθ+isinθ యొక్క సూక్ష్మరూపం cisθ; (i) $\text{cis}\theta_1.\text{cis}\theta_2=\text{cis}(\theta_1+\theta_2)$ (ii) $\frac{\text{cis}\theta_1}{\text{cis}\theta_2} = \text{cis}(\theta_1-\theta_2)$

BABY BULLET-Q